# ప్రజా జీవితంలో 20 ఏళ్లు పూర్తి చేసుకున్న రేవంత్ రెడ్డి

- వైరా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్



**కారేపల్లి, జూలై 4, ప్రజాజ్యోతి:** ప్రజా జీవితంలో విజయవంతంగా 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు అని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శనివారం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ, ప్రజా సేవ పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపుతున్న అంకితభావం, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆయన కొనసాగిస్తున్న పాలన మరింత విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. జడ్పీటీసీగా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి చేరుకోవడం ఆయన పట్టుదల, ప్రజల పట్ల నిబద్ధత, నిరంతర కృషికి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రతి పదవిని ప్రజా సేవకు వేదికగా మలుచుకుంటూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న నాయకుడిగా రేవంత్ రెడ్డి ఎదిగారని ఎమ్మెల్యే కొనియాడారు. ప్రస్తుతం రాష్ట్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, సంక్షేమం అనే ప్రధాన లక్ష్యాలతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

ఆదివారం | 5 | జులై | 2026 ◆ పేజీలు : 5






- వ్యవసాయం నుంచి ఆరోగ్యం వరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- ఖమ్మం జిల్లాలో తాగునీటి సమస్య లేదు వరదలకు పూర్తి సన్నద్ధం - జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- వానాకాలం పరిస్థితులు, ప్రజారోగ్యం, వరదల పై జిల్లా యంత్రాంగం అప్రమత్తం ఉండాలి
- సీజన్ లు వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పలు అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా


# పంట మార్పిడి, ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి

## సీఎస్ సంజయ్ జాజు

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** పంట మార్పిడి విధానాలు, ఆయిల్ పామ్ పంటల సాగు విస్తీర్ణం పెంచేలా రైతులను అధికారులు ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వానాకాల పరిస్థితులు, తాగునీటి సరఫరా, వ్యవసాయ అవసరాలు, ఎరువులు–విత్తనాల లభ్యత, ప్రజారోగ్యం, వరదల సన్నద్ధత, విద్యా శాఖ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ రాష్ట్రంలో 2026 – 27 సంవత్సరానికి 85 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేసేందుకు లక్ష్యంగా నిర్దేశించామన్నారు. దీనికి అనుగుణంగా జిల్లాలలో అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. పంట మార్పిడి

మిగతా 2 లో...

# ఫ్లై ఓవర్ పై విద్యుత్ లైట్లకు మోక్షం ఎన్నడు.?



- ఫ్లై ఓవర్ పై సమస్యలు తీరేదేన్నడు.?
- వాహనదారుల సమస్యలు తీరేదెన్నడు.?
- ఇంకా ఎన్ని రోజులు ఈ తిప్పలు.?
- భట్టి సార్ జరా బోనకల్ ఫ్లై ఓవర్ వైపు చూడండి
- కోరుతున్న మండల ప్రజలు

**బోనకల్, జులై 4 ( ప్రజా జ్యోతి):** బోనకల్ మండల కేంద్రంలో ఉన్న ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టిన నుండి చీకటిమయంలో కనిపిస్తుంది. సాయంత్రం ఆరు దాటితే చాలు ఫ్లై ఓవర్ అంతా అంధకారమే. భారీ వాహనాలు తిరిగే ఈ ఫ్లై ఓవర్ పై విద్యుత్ లైట్లు లేక వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చీకటి పడితే చాలు ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి కనిపిస్తుంది. చీకటి పడితే ఈ ఫ్లైఓవర్ పై వాహనదారులు ప్రయాణించాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణించాల్సిందేనంటూ ఆవేదన చెందుతున్నారు. గతంలో ఈ ఫ్లై ఓవర్ పై

మిగతా 2 లో...

# జిల్లాలో జరుగుతున్న రహదారులు, అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- అభివృద్ధి పనుల్లో శాఖల సమన్వయంతో ముందుకు సాగాలి
- రహదారుల నిర్మాణంలో నాణ్యతతో పాటు గడువుకు ప్రాధాన్యం ఇవ్వాలి
- జిల్లాలో సీఎం పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలి
- జిల్లాలో ఆర్&బీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** జిల్లాలో వివిధ నియోజకవర్గాల్లో చేపట్టిన రహదారులు, వంతెనలు,భవనాలు తదితర అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో ఆర్&బీ శాఖ ఆధ్వర్యంలో

మిగతా 2 లో...

# రూ.89 లక్షల గంజాయి పట్టివేత

## సీఐ శ్రీహరి

- 69 కేజీల గంజాయి, ఇతియోస్ కారు, రూ..500 నగదు సీజ్,ఒకరు అరెస్ట్



**సత్తుపల్లి జూలై04(ప్రజా జ్యోతి)** కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, విశ్వసనీయ సమాచారం మేరకు పట్టణ సీఐ తుమ్మలపల్లి శ్రీహరి ఒడిస్సా రాష్ట్రం నుండి హైదరాబాద్ తరలిస్తున్న166.360 కేజీలు గల గంజాయి 80ప్యాకెట్లను సీజ్ చేసి, కేసు నమోదు చేసిన సంఘటన చోటు చేసుకుంది. ఒడిస్సా రాష్ట్రం నుంచి హైదరాబాద్ ఇతియోస్ కార్ ఏపీ39ఏటి 8240 అనే కార్ లో ప్రభిన్ బాత్ర కారు డ్రైవర్ గా పనిచేస్తూ, ఒడిస్సా లో గంజాయిని సరఫరా చేసి, బికారి అను అతను వద్ద ఉన్న 80ప్యాకెట్ల గంజాయి ప్యాకెట్లను కారులో తీసుకొని హైదరాబాదులో

మిగతా 2 లో...

## జిల్లాలో జరుగుతున్న రహదారులు, అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రహదారులు, భవనాల నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి పనులను వేగవంతం చేయాలని సూచించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా,నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.సీఆర్ ఎఫ్ నిధులతో చేపడుతున్న రహదారి నిర్మాణాల్లో ప్రజల ఆస్తులకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పనుల అమలులో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం కేబుల్ బ్రిడ్జి ప్రాంతంలో కొనసాగుతున్న రహదారి పనులు, ముదిగొండ–వల్లభి ఫోర్ లేన్ రహదారి నిర్మాణ పనులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, నిర్ణీత మెజర్ మెంట్ ప్రకారం చేపట్టాలని సూచించారు.బోనకల్–ఆలపాడు రహదారి నిర్మాణంలో సంబంధిత తహసీల్దార్ కు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే పంపించి,అనుమతులు వచ్చిన వెంటనే పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ నెలలో ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించే అవకాశం ఉన్నందున సంబంధిత అన్ని అభివృద్ధి పనులు, ఏర్పాట్లను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేసేలా శాఖల మధ్య సమన్వయంతో కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో అధికారులు తమ పరిధిలోని పనుల పురోగతిని వివరించగా, పెండింగ్ లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించి అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్&బీ ఎస్ఈ యుగంధర్, ఈఈ బషీర్,సీతారామయ్య, డిఈ భగవాన్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రూ..89 లక్షల గంజాయి పట్టివేత... సీఐ శ్రీహరి



(మొదటి పేజీ తరువాయి...)

తాను చెప్పిన వ్యక్తికి అందజేసి రావాలని అందుకు నీకు రూ..10 వేల రూపాయలు ఇస్తాను,అని ఒప్పందంపై గంజాయి ప్యాకెట్లకు బ్రౌన్ టెపు చుట్టి, గ్రీన్ ఫీల్డ్ హైవే మీదుగా శుక్రవారం వస్తున్నాడు.వేంసూర్ దగ్గర లింగపాలెం ఎగ్జిట్ దగ్గర దిగి భోజనం చేసి,సత్తుపల్లి మీదుగా వెళ్లేందుకు సిద్ధపడగా, నమ్మదగిన సమాచారం మేరకు పట్టణ సీఐ శ్రీహరి వాహన తనిఖీలు నిర్వహించగా, గంజాయి ఉన్నట్లు గుర్తించి వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించారు.పట్టుకున్న గంజాయి విలువ రూ..89 లక్షల రూపాయలు ఉంటుందని అంచన, వారి వద్ద 500 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గంజాయి నిరోధక చట్టంలో భాగంగా ఎవరైనా వ్యక్తులు గంజాయి అమ్మినా, కొనుగోలు చేసినా చట్టపరమైన చర్యలు ఉంటాయని, గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం అందిస్తే వారికి తగిన పారితోషకం అందిస్తానని సీఐ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పంట మార్పిడి, ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి...)

విధానాలను అవలంబించాలన్నారు. కూరగాయల సాగు వైపు దృష్టి సారించాలని వివరించారు. సూక్ష్మ సేద్య పద్ధతులు రైతులు పాటించేలా ప్రోత్సహించాలని తెలిపారు.యూరియా, డిఎపి, ఇతర కాంప్లెక్స్ ఎరువులన్నీ రైతులకు సరిపడినన్ని అందించాలన్నారు.ఎరువులను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్లు స్వయంగా ఈ అంశంపై పటిష్ట నిఘా ఉంచాలని వివరించారు.ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాల వారీగా ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను సమీక్షించారు.




దేశంలోనే ఫార్మర్ రిజిస్ట్రీలో తెలంగాణ రాష్ట్రం 71.45 శాతంతో మొదటి స్థానంలో ఉందని అన్నారు. వర్షాకాలం కాలానుగుణ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ జిల్లాలోని పరిస్థితులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. జిల్లాలో ప్రస్తుతం తాగునీటి సమస్య లేదని, మున్నేరు, పాలేరు, వైరా ప్రధాన జలాశయాల నుంచి తాగునీటి అవసరాలకు తగినంత నీరు అందుబాటులో ఉందని తెలిపారు. సాగునీటి పరంగా కొన్ని ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టామని చెప్పారు.విత్తనాల విక్రయ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని, అక్రమాలకు పాల్పడిన ఒకరిపై ఇప్పటికే కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఎరువులకు ఎలాంటి కొరత లేదని, యూరియా యాప్ ద్వారా ఎరువుల పంపిణీని సమర్థవంతంగా పర్యవేక్షిస్తున్నామని, రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.ప్రజారోగ్య పరిరక్షణకు అన్ని శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నామని, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు.జిల్లాలో డెంగ్యూ కేసులు తగ్గుముఖం పట్టాయని, ప్రధానంగా పట్టణాలు, పట్టణ శివారు ప్రాంతాల్లో మాత్రమే కొన్ని కేసులు నమోదవుతున్నాయని చెప్పారు.వరదల సన్నద్ధతపై ఇప్పటికే పలుమార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించామని, అవసరమైతే వెంటనే స్పందించేందుకు ఎన్ డీఆర్ ఎఫ్ బృందాలను ముందస్తుగా సిద్ధంగా ఉంచాలని కోరినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. విద్యాశాఖకు సంబంధించి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల కోసం జిల్లాలో రెండు ప్రాంతాలను గుర్తించినట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు.

అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారులు పద్ధతులు మార్చుకొని స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే స్పందించి దానికి తగ్గట్టు పనులు చేయాలని అధికారులు తమ పరిధిలో ఉన్నవి తప్పనిసరిగా చేయాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే నా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు.

ఈ సమావేశంలో వ్యవసాయ,ఉద్యానవనం, వైద్య ఆరోగ్య శాఖ,సంక్షేమ శాఖ,రెవెన్యూ, వివిధ శాఖల సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లై ఓవర్ పై విద్యుత్ లైట్లకు మోక్షం ఎన్నడు.?

(మొదటి పేజీ తరువాయి...)

ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన దాఖలాలు కూడా ఉన్నాయి. గత 15 సంవత్సరాల నుండి ఈ ఫ్లై ఓవర్ కు విద్యుత్ దీపాలు, మెట్లకు మోక్షం రావడం లేదు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో కూడా నాయకులు గానీ, ప్రజాప్రతినిధులు గాని ఈ ఫ్లై ఓవర్ పై తిరిగారే తప్ప ఫ్లైఓవర్ సమస్యలు మాత్రం పరిష్కారం చేయలేదు. అంధకారంలో ఉన్న ఈ ఫ్లై ఓవర్ సమస్యలు తీరేది ఎన్నడని మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ప్రభుత్వ చీఫ్ విప్ గా ఉన్నప్పుడు ఈ ఫ్లై ఓవర్ నిర్మాణమును చేపట్టారు. ఆ తరువాత 10 సంవత్సరాలు బి ఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ ఫ్లై ఓవర్ గురించి పట్టించుకున్న నాథుడే లేడంటూ మండల ప్రజలు అంటున్నారు. నాటి భట్టి హయాంలో చేపట్టిన ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం నేటి డిప్యూటీ సీఎం బట్టి హాయంలోనే అభివృద్ధి చెందుతుందని మండల ప్రజలు ఆశపడుతున్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్న ఈ బోనకల్ ఫ్లైఓవర్ కు మోక్షం కలగడం లేదు.? మధిర నియోజకవర్గంలో అంతర్గత రోడ్లు అన్ని అభివృద్ధి చెందుతున్నాయి. కానీ బోనకల్ మండల కేంద్రంలో ఉన్న ఫ్లై ఓవర్ మాత్రం ఎందుకు అభివృద్ధి చెందడం లేదంటూ ప్రజల్లో నడుస్తున్న చర్చ.? చీకటిమయంలో ఉన్నా ఈ ఫ్లై ఓవర్ పై విద్యుత్ దీపాలు లేక ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఫ్లై ఓవర్ పై విద్యుత్ దీపాలు, మెట్ల కొరతకు మోక్షం ఎన్నడూ అంటూ మండల ప్రజలు, వాహనదారులు అంటున్నారు. విద్యుత్ దీపాలు వేసేది ఎన్నడు, ఈ ఫ్లై ఓవర్ రూపురేఖలు మారేది ఎన్నడు, వాహనదారుల సమస్యలు తీరేదేన్నడు అంటూ మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. చీకటిమయం లో కనిపిస్తున్న ఈ ఫ్లై ఓవర్ పై ఈ తిప్పలు తప్పవా అంటూ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. రాత్రిపూట ఈ ఫ్లైఓవర్ పై ప్రయాణించాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణించవలసి వస్తుందని మండల ప్రజలు అంటున్నారు. దీనికి తోడు ఈ ఫ్లై ఓవర్ పై ఆర్ అండ్ బి అధికారుల వైఫల్యంతో పరిశుభ్రత కూడా లోపించి అధ్వానంగా కనిపిస్తుంది. ఎన్నడూ కూడా ఆర్ అండ్ బి అధికారులు ఈ ఫ్లై ఓవర్ పై పరిశుభ్రతను చూసిన దాఖలాలు లేవంటూ మండల ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇంకా ఎన్నిరోజులు పడాలి ఈ బాధలని మండల ప్రజలు అంటున్నారు. ఇకనైనా అధికారులు, నాయకులు స్పందించి చీకటి మయంగా ఉన్నా ఈ ఫ్లై ఓవర్ పై విద్యుత్ లైట్లు, మెట్లు అమర్చే విధంగా కృషి చేయాలని మండల ప్రజలు, వాహనదారులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

వీటన్నిటికి తోడు ఫ్లై ఓవర్ పై పరిశుభ్రత లోపించడంలో ఆర్ అండ్ బి అధికారుల వైఫల్యం కనిపిస్తుందని మండల ప్రజలు బహిరంగంగానే అంటున్నారు. ఇకనైనా డిప్యూటీ సీఎం బట్టి సార్ బోనకల్ ఫ్లైఓవర్ పై జర దృష్టిసారించి మండల ప్రజల బాధలను ఆలకించి ప్రమాదాలు జరగకుండా విద్యుత్తులైట్లను, మెట్ల కొదతాను పరిష్కరించాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.



## సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగమయి విస్తృత పర్యటన

**వేంసూరు జులై 4ప్రజాజ్యోతి** కొండిగట్ల గ్రామం లో పెద్దలు కారుమంచి నాగేశ్వరావు, సుధారాణి కుమారుడు వరుడు షణ్ముఖ్, వధువు " కృష్ణవేణి వివాహం జరిగిన సందర్బంగా వారి ఇంట సత్యనారాయణ స్వామివ్రత పూజా కార్యక్రమం లో పాల్గొని నూతన దంపతులను సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగమయి శుభాకాంక్షలు తెలియజేసారు అలాగె వేంసూరు మండలం – జయలక్షి పురం గ్రామం లో కాంగ్రెస్ నాయకులు బొంతు గిరి తండ్రి పెద్దలు బొంతు వెంకటేశ్వరరావు వారి నివాసం లో కలుసుకొని వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని మనోదర్యాన్ని ఇచ్చారు వేంసూరు మండలం లో శనివారం సత్తుపల్లి శాసన సభ్యురాలు విస్తృత పర్యటన చేశారు



# ఓట్ల తొలిగింపు కాకుండా అప్రమతంగా ఉండాలి

- **సర్ కార్యక్రమంలో బీఎన్ఏ లు తప్ప కుండా ఉండాలి.**
- **మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ దయాకర్ రెడ్డి.**





**నేలకొండపల్లి, జులై 4 ప్రజా జ్యోతి :** సర్ కార్యక్రమంలో ఓట్ల తొలిగింపు కాకుండా బీఎన్ఏ లు అప్రమతంగా ఉండాలని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాక ర్రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీ లో రేషన్ దుకాణం దూరం కావటంతో వార్డు సభ్యులు కొడిరెక్క వినోద్, మన్నె సుప్రజ లు మంత్రి కి ఫిర్యాదు చేశారు. స్పందించిన మంత్రి కాలనీ కి షిఫ్ట్ చేశారు. కాలనీ తో నూతనంగా ఏర్పాటు చేసిన దుకాణం ను శనివారం ప్రారంభించారు. కాలనీ వాసులు మంత్రి చిత్ర పటం కు పంచామృతములతో అభిషేకం చేశారు. కాలనీ లో మంచినీటి కొరత తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదు చేశారు. రూ.50 లక్షలతో వాటర్ ట్యాంక్ మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలోనే పనులు చేపడతారన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాల ను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....సర్ కార్యక్రమంలో ప్రతీ బీఎన్ఏ లు విధిగా పాల్గొనాలని సూచించారు. అర్హత ఉన్న ఒక్క ఓటు కూడ పోకూడదన్నారు. సరీ కార్యక్రమం పై ప్రతీ ఓటరు ను కలిసి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మ న్ వెన్నపూసల సీతారాములు, నాయకులు శాఖమూరి రమేష్, బచ్చలకూరి నాగరాజు, అంజిని, బొడ్డు బొందయ్య, వెంకన్న, రాయపూడి నవీన్, పసుపులేటి శ్రీలత, యడవల్లి నాగరాజు, మన్నె నరేష్, కడియాల నరేష్, ఏడకొండలు, పసుపులేటి ఉపేందర్, నల్లాని మల్లిఖార్జున్రావు, వార్డు సభ్యులు కొడిరెక్క వినోద్, మన్నె సుప్రజ పాల్గొన్నారు.

## చిన్నారుల యోగక్షేమాలే ప్రధానం... రెహనా కమల్

- **శిథిలమైన వాటర్ ట్యాంక్ తొలగింపు**



**సత్తుపల్లి జూలై04(ప్రజా జ్యోతి )** మున్సిపాలిటీ పరిధిలోని, మండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ పాఠశాలలో ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన, వాటర్ ట్యాంక్ శిథిలావస్థకి చేరుకొని ఎప్పుడు కూలిపోతుందో, ఏమి ప్రమాదం జరుగుతుందో,అని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దృష్టికి,పాఠశాల సిబ్బంది తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన శాసన సభ్యురాలు మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్ దానిని వెంటనే తీసి చేయాలని,ఆదేశించడంతో శనివారం వాటర్ ట్యాంకును కూల్చి వేసినారు. ఈ విధంగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యేకు,మున్సిపల్ చైర్ పర్సన్ కు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. అలానే ఉంచితే వర్షాకాల రీత్యా కూలి ప్రమాదాలు జరిగితే, ప్రాణాలు తిరిగి రావని, మంచి పరిపాలన అందిస్తున్నారని, ఎమ్మెల్యేను కొనియాడారు.

## కట్టుకాచారం లో విద్యా ప్రవేశ్ ప్రారంభం



**నేలకొండపల్లి, జూలై 4 ప్రజా జ్యోతి :** మండలం లోని కట్టుకాచారం పాఠశాల లో శనివారం విద్యా ప్రవేశ్ కార్యక్రమం ను మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ప్రభుత్వ పాఠశాల అంటే భయం పొగొట్టి ఆడుతూ...పాడుతూ బడికి అలవాటు చేసే కార్యక్రమం ను కొత్తగా ప్రవేశపెట్టిందన్నారు: 12 వారాల పాటు ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. పిల్లల శారీరక, మానసిక వికాసం, సామాజిక భావోద్వేగం, ఎదుగుదల, ఆరోగ్యం, పరిశుభ్రత పై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారని తెలిపారు. పుస్తకాలతో పని లేకుండా మూడు నెలల పాటు ఇండోర్, ఆవుట్ డోర్ ఆటలు, బొమ్మలు గీయటం, మట్టితో వస్తువులు తయారు చేయించటం, చిన్న చిన్న కథలు చెప్పటం వంటి వాటి ద్వారా పిల్లల ను భాగస్వామ్యులను చేయనున్నట్లు తెలిపారు. విద్యా ప్రవేశ్ కార్యక్రమంప్రారంభం కు అవసరమైన మెటిరియల్ ను అందించిన ఉపాధ్యాయుడు ఇటిక్యాల సురేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాందాసు, ఉపాధ్యాయులు కళ్యాణి, సురేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జూలై04(ప్రజా జ్యోతి )**మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల ఒగ్గు ప్రసాద్ రెడ్డి,స్రవంతి దంపతులు ఇటీవల నూతనంగా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసినారు. శనివారం గృహప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుని,విశిష్ట అతిథిగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆహ్వానించారు. వారి కోరిక మేరకు ఆమె హాజరై, నూతనంగా నిర్మించిన ఇంటిని ప్రారంభించారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కొత్తూరు ఉపసర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,బంధువులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఖమ్మం జిల్లాలో చురుగ్గా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

- **జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**
- **ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి**
- **కొనసాగుతున్న పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ**
- **సమాంతరంగా డిజిటలైజేషన్ ప్రక్రియ**
- **మునిసిపల్, మండల కేంద్రాల్లో సహాయక కేంద్రాల ఏర్పాటు**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిలలో ఓటర్ల ప్రత్యేక సవరణ కార్యక్రమం అత్యంత పారదర్శకంగా, చురుగ్గా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ఈ ప్రక్రియ ముఖ్య ఉద్దేశ్యమని కలెక్టర్ తెలిపారు. కొత్త ఓటర్లను చేర్చడం, చనిపోయిన వారిని ఓటరు జాబితా నుండి తొలగించడం ఓటర్ల వ్యక్తిగత వివరాల్లో అవసరమైన సవరణలు చేపట్టడం ఈ ప్రక్రియ లో చేస్తారని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ ఇప్పటికే విజయవంతంగా పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. పంపిణీ చేసిన ఫారాలను పూర్తి చేసి, తిరిగి స్వీకరించే ప్రక్రియ ప్రస్తుతం వేగంగా కొనసాగుతోందన్నారు. అర్హులైన వారందరూ తమ వివరాలను సకాలంలో అందించాలని కలెక్టర్ కోరారు.జిల్లాలో 1460 మంది బూత్ లెవల్ అధికారులు ఓటరు ప్రత్యేక సవరణ కార్యక్రమంలో నిమగ్నమై పనిచేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు.జిల్లా వ్యాప్తంగా 98.82 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి చేసినట్లు, ఇప్పటివరకు 11.85 శాతం ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లు తెలిపారు.స్వీకరించిన ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా చేపడుతున్నట్లు కలెక్టర్ అన్నారు. దీనివల్ల ఓటర్ల జాబితా మరింత ఖచ్చితత్వంతో రూపొందుతుందని తెలిపారు.ఓటర్లకు సహకరించడానికి మునిసిపల్, మండల కేంద్రాల్లో సహాయక కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ అన్నారు. సహాయక కేంద్రాల బాధ్యులు ప్రజల సందేహాలు తీర్చడంతోపాటు, ఎన్యుమరేషన్ ఫారాలు నింపడంలో సహకరిస్తారని తెలిపారు.ఓటర్ల ప్రత్యేక సవరణ ప్రక్రియపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని కలెక్టర్ అన్నారు. ఇది పూర్తిగా నిబంధనలకు లోబడి,పారదర్శకంగా జరుగుతున్న ప్రక్రియ అని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటుహక్కు కల్పించడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణతో జిల్లా యంత్రాంగం పనిచేస్తున్నట్లు అన్నారు. ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ఓటరు నమోదు,సవరణ ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఒక్కొక్కరికి 10 వేలు జరిమానా విధించిన న్యాయమూర్తి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు చేసిన 70 డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులలోని వాహనదారులకు గౌరవ న్యాయమూర్తి బి.నాగలక్ష్మి విచారించి జరిమానా విధించారు. ఈ కేసుల్లో ప్రతి ఒక్క వాహనదారుడికి 10 వేల చొప్పున మొత్తం 7 లక్షల రూపాయలు జరిమానా విధించారు.ఈ సందర్భంగా ఖమ్మం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బెల్లం సత్యనారాయణ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు, ప్రాణనష్టం సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రజలు తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా దృష్టిలో ఉంచుకొని మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించి,సురక్షితమైన రహదారి ప్రయాణానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## దొడ్డి కొమరయ్య జీవితం ఆదర్శం

**నేలకొండపల్లి, జులై 4 ప్రజా జ్యోతి:**తెలంగాణ తొలి పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరం కు ఆదర్శమని బీజెపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో కొమరయ్య వర్ధంతి ని నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నిజాం నవాబు లకు వ్యతిరేకంగా ఉద్యమించిన గొప్ప నాయకుడన్నారు. తెలంగాణ విముక్తి కోసం వేలాది మంది ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు. ఆయన చూపిన తెగువ నేటి తరం కు ఆదర్శమన్నారు. ఆయన చూపిన మార్గంలో పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ షర్ఫుద్దీన్, సూరేపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినుద్దీన్, తేజావత్ నాగరాజు, శ్రీనివాసరావు, హనుమంత్. మూడు రమేష్. తేజావత్ గోపి, తేజావత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రం పార్టీ కార్యాలయం లో స్వామి వివేకానంద వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ కార్యాలయంలో గిరిజన మోర్చా సమావేశం ను నిర్వహించారు. గిరిజనుల సమస్యల కోసం క్షేత్ర స్థాయిలో ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.



# జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

- ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ శ్రేణులకు మండల నాయకత్వం పిలుపు
- జులై 7న మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు
- ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు పడిశాల నాగేశ్వర రావు మాదిగ



**ముదిగొండ జులై 4( ప్రజా జ్యోతి )** ముదిగొండ మండల కేంద్రంలో ఎమ్మార్పీ ఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో జూన్ 7 ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జరగబోయే కార్యక్రమాలను వివరిస్తూ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి శ్రేణులు ఎమ్మార్పీఎస్ జెండాలతో మానవహారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎం ఎస్ పి ముదిగొండ మండల అధ్యక్షుడు పడిశాల నాగేశ్వరరావు మాట్లాడుతూ జూన్ 7న జరగబోయే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో ఉన్న ప్రతి గ్రామములో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేయాలని అదే రోజున ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ జన్మదిన వేడుకలు జరపాలని ప్రతి ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ కార్యకర్త ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు గూడూరు వీరస్వామి మాదిగ,కొలిక పొంగు వెంకటరావు మాదిగ,ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు పడిశాల నాగేశ్వరరావు మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు అనిల్ మాదిగ, విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు గుంజులూరి రాంబాబు మాదిగ, మేడేపల్లి గ్రామ అధ్యక్షుడు బొడ్డు శ్రీను మాదిగ, కట్టకూరి రాంప్రసాద్ మాదిగ, ఎస్ కే సైదా పాషా తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుడు దొడ్డి కొమరయ్య

- బిసి హెచ్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు



**బోనకల్, జులై 4 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ఉద్యమ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహనీయుడు దొడ్డి కొమరయ్య అని,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు కొనియాడారు. మండల కేంద్రంలోని తూము ప్రకాశరావు భవన్ లో కొమురయ్య 80వ వర్ధంతిని శనివారం జరిపారు. ముందుగా కొమురయ్య చిత్రపటానికి ఏఐటీయూసీ రాష్ట్ర, జిల్లా ప్రధాన కార్యదర్శులు సింగు నరసింహరావు, తోట రామాంజనేయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ... తెలంగాణ రైతాంగ ఉద్యమ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన త్యాగం, ధైర్యసాహసాలు భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. దొరల దురహంకారంపై తిరగబడి ప్రాణాలు అర్పించిన కొమరయ్య జీవితం నేటికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బత్తినేని నాగప్రసాదరావు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బత్తినేని నీరజ, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మండల సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సమితి సభ్యురాలు తాటి నిర్మల, మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు, బలుగూరి అచ్చయ్య, బిసి హెచ్ఎస్ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకెన పవన్, మండల కన్వీనర్ బెజవాడ నరేష్, చిరునోముల గ్రామ కన్వీనర్ గుంపుల జయరాజు, కృష్ణారావు, యంగల గిరి తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత, నిజాయితీతో ప్రజాసేవ చేసిన మహోన్నత నాయకుడు రోశయ్య

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- సుదీర్ఘ రాజకీయ అనుభవంతో విశిష్ట సేవలందించిన మహానేత రోశయ్య
- రోశయ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సంక్షేమానికి కృషి చేయాలి
- మాజీ గవర్నర్ కొణిజేటి రోషయ్య జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో తనదైన ముద్ర వేసిన కర్షక నాయకుడు,బహుముఖ ప్రజ్ఞాశాలి,సౌమ్యత,విషయ పరిజ్ఞానం, నిబద్ధతతో కూడిన ప్రజానాయకుడు కీర్తిశేషులు కొణిజేటి రోశయ్య అని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ కొనియాడారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంలో సుదీర్ఘకాలం ఆర్థిక మంత్రిగా సేవలందించి, బడ్జెట్ రూపకల్పనలో అసాధారణ నైపుణ్యంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన మహానేతగా ఆయన నిలిచారని పేర్కొన్నారు.శనివారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాజీ తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్య 93వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన జీవిత విశేషాలు,ప్రజాసేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, కొణిజేటి రోశయ్య గుంటూరు లో జన్మించారని, గుంటూరు హిందూ కళాశాలలో కామర్స్‌లో డిగ్రీ పూర్తి చేసిన ఆయన, ఆంధ్ర ఉద్యమంతో రాజకీయ జీవితాన్ని ప్రారంభించి ప్రజా సేవలో అడుగుపెట్టారని పేర్కొన్నారు.1968 నుంచి 1980 వరకు శాసనమండలి సభ్యుడిగా ప్రజలకు సేవలందించిన రోశయ్య,మర్రి చెన్నారెడ్డి మంత్రివర్గంలో తొలిసారిగా రోడ్లు –భవనాలు,రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. అనంతరం పలు ముఖ్యమంత్రుల మంత్రివర్గాల్లో ఆర్థిక శాఖతో పాటు అనేక కీలక శాఖలను సమర్థవంతంగా నిర్వహించి, తన పరిపాలనా దక్షతను చాటుకున్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సమర్థంగా నడిపిస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టడంలో ఆయనకు ఉన్న అపార అనుభవం, నైపుణ్యం ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందన్నారు. 2009 సెప్టెంబర్ 3 నుంచి 2010 నవంబర్ 24 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన రోశయ్య, అనంతరం 2011 ఆగస్టు 31న తమిళనాడు గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసి,2016 ఆగస్టు 30 వరకు ఆ పదవిలో విశిష్ట సేవలందించారని కలెక్టర్ తెలిపారు.రోశయ్య నిరాడంబర జీవన విధానం,పరిపాలనా అనుభవం,ప్రజాసేవ పట్ల అంకితభావం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్న కలెక్టర్, ఆయన చూపిన మార్గాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, కలెక్టరేట్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

# PSR ట్రస్ట్ ఆర్థిక సాయం



**నేలకొండపల్లి, జూలై 4 ప్రజా జ్యోతి:** మండలం లో ఇటీవల మరణించిన 50 కుటుంబాల వారికి PSR ట్రస్ట్ ద్వారా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు.కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి అండగా ఉంటామని ధైర్యం చెప్పి ఆర్థిక సాయంఅందించారు.ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేదల మనిషని వారి కష్టాల్లో ఆయన పాలు పంచుకుంటారన్నారు.ఒక వైపు నియోజకవర్గాన్ని ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తూనే మరోవైపు PSR ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పేద ప్రజలను ఆదుకుంటున్నారని వారు తెలిపారు.ఈకార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్,నెల్లూరి భద్రయ్య,నల్లాని మల్లిఖార్జున్ ఆయాగ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# కసాయి తండ్రి చేతిలో కొడుకు హతం

- నిందితుడి కోసం ముమ్మర గాలింపులో పోలీసులు



**సత్తుపల్లి జూలై04(ప్రజా జ్యోతి )** సర్వ సభ్య సమాజం తలదించుకునేలా ఓ కసాయి తండ్రి తన కన్న కొడుకుని కత్తితో నరికి చంపిన ఘటన శుక్రవారం రాత్రి కల్లూరు లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన కొత్తపల్లి సీతారాములు ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడు. గత కొద్ది రోజుల క్రితం ఇంటి అమ్మకం విషయంలో తండ్రి కొడుకులకొత్తపల్లి కిరణ్ కుమార్ (35)మధ్య గొడవలు జరుగుతున్నాయి. పలు సందర్భాలలో తండ్రి తన కుమారుడిని చంపి అయినా, ఇల్లును అమ్మేస్తానని బహిరంగనే అన్నట్లు సమాచారం. ఏదో ఆవేశంలో తండ్రి అంటున్నాడు,కన్న కొడుకుని చంపుతాడా అనే తోరణిలో ఉంటున్నారు. తండ్రి కొడుకులు ఒకే ఇంట్లో ఉండటంతో,శుక్రవారం రాత్రి కుమారుడు కొత్తపల్లి కిరణ్ సుమారు 8 గంటల 30 నిమిషాలు సమయంలో తను అనుకున్న పథకం ప్రకారం కుమారుడుని మద్యం షాపుకు తీసుకువెళ్లి, ఫుల్లుగా మద్యం తాపించి, మత్తు లోకి జారుకున్న కొడుకుని తిరిగి ఇంటికి తీసుకొచ్చి విచక్షణ రహితంగా కొట్టి, తల వెనుక భాగంలో కత్తితో నరకడంతో విపరీతమైన రక్తస్రావం కిరణ్ కుమార్ అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఈ ఘటన చూసిన తండ్రి ఆటో వేసుకొని పరారీలో ఉన్నాడు. మృతుడికి భార్య విజయ జ్యోతి,ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు.మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడి కోసం మూడు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు.

# రాయుడుపాలెం గ్రామ ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం

- సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి



**వేంసూరు జులై 4 ప్రజాజ్యోతి** రాయుడు పాలెం గ్రామం లో శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి చైర్మన్ గా వడ్లమూడి నరసింహ రావు మరియు 5 గురు కమిటీ సభ్యులు మరియు రాయుడు పాలెం గ్రామం లో బెండాలపాడు వీరన్న వీరభద్రుడు గుడి చైర్మన్ గా కాకాని శ్రీనివాస్ రావు గారు మరియు 5 కమిటీ సభ్యులు కు శుభాకాంక్షలు తెలియజేసి, పూజా కార్యక్రమం లో సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి AMC చైర్మన్ దోమ ఆనంద్,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ సోమిరెడ్డి, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, రాయుడు పాలెం సర్పంచ్, నాయకులు మేడా వెంకటేశ్వర రావు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, మండలం ,కార్యకర్తలు, భక్తులు ప్రజలు, మహిళా, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో నిజాయితీ, క్రమశిక్షణే ఉద్యోగికి నిజమైన సంపద

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- నిబద్ధతతో ప్రజలకు చేసిన సేవలే శాశ్వత గుర్తింపుగా నిలుస్తాయి
- 41 ఏళ్ల నారాయణ మూర్తి అంకితభావ సేవలను కొనియాడిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని, విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసిన అధికారులు పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు.కలెక్టరేట్‌లో జూన్ 2026లో పదవీ విరమణ పొందిన తహసీల్దార్ సూపరింటెండెంట్ ఎస్.వి. నారాయణమూర్తికి శనివారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి పాల్గొని నారాయణమూర్తి అందించిన విశిష్ట సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవ అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి లభించే గొప్ప అవకాశమని అన్నారు. నారాయణమూర్తి 41 సంవత్సరాలపాటు వివిధ హోదాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించారని పేర్కొన్నారు.కార్యాలయ నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన,బాధ్యతాయుత వైఖరితో సహచర ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు.ప్రభుత్వ విధులను నిర్వహించే ప్రతి ఉద్యోగి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని,పదవులు తాత్కాలికమైనవైనా, సేవల ద్వారా సంపాదించుకున్న మంచి పేరు శాశ్వతంగా నిలిచిపోతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలో ఆయన చూపిన నిబద్ధత,అంకిత భావం యువ ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు.పదవీ విరమణ ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, కుటుంబ సభ్యులతో మరింత సమయం గడుపుతూ ఆరోగ్యవంతమైన, ప్రశాంతమైన, ఆనందకరమైన జీవితాన్ని గడపాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జీవితంలో రెండో ఇన్నింగ్స్‌ను కూడా అదే ఉత్సాహంతో ప్రారంభించి సమాజానికి తమ అనుభవాన్ని పంచాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ నారాయణమూర్తి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉద్యోగులు నారాయణమూర్తితో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన సేవలను ప్రశంసించారు. కుటుంబ సభ్యులు జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్డీఓ సునీల్‌రెడ్డి, డీఆర్‌డీఏ శ్రీరాం, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిదీన్, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో సాకారమైన సొంతింటి కల

- చిన్న మండవలో ఘనంగా గృహప్రవేశం



**చింతకాని జులై 04ప్రజాజ్యోతి :** మండలంలోని చిన్న మండవ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి హాజరయ్యారు.చిన్న మండవ గ్రామ లో చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,నూతన గృహంలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలు,ఐశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులు పర్చగాని ఏడుకొండలు – నాగమణి దంపతులు మరియు అరవికోట్ల ఏసోబు – శైలజ దంపతులు మాట్లాడుతూ, తమ సొంతింటి కలను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పర్చగాని వెంకట్రాములు ఉప సర్పంచ్ తంగిరాల మాధవి, చింతకాని మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఆత్మకూరి రవికుమార్, ఉపాధ్యక్షుడు డోకుపర్తి గోపి, వార్డు సభ్యులు గుండ్ల అనిల్, కాసిమాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాసిమాల అశోక్, తంగిరాల నరసింహారావు,పర్చగాని సతీష్, గుండ్ల వెంకటేశ్వర్లు, పర్చగాని సీతయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, పర్చగాని సతీష్,మొర్ల కృష్ణ, కోయ నాగేశ్వరరావు,తుపాకుల వెంకటనారాయణ, గుండ్ల కృష్ణ రమాదేవి,చింతల రామారావు, గ్రామ పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో కాంగ్రెస్ నేతలు చురుకుగా పాల్గొనాలి

- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్



**చింతకాని జులై 04ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక & విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ ప్రక్రియలో సూపర్వైజర్స్,కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని గోపి యాదవ్ పిలుపునిచ్చారు.సమయం చాలా తక్కువగా ఉన్నందున ఈ నెల 28వ తేదీ లోపు తమ తమ డివిజన్లలో అర్హత కలిగిన ప్రతి ఓటరు వివరాలు తప్పనిసరిగా నమోదు అయ్యేలా ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు నింపించి, వాటిని సంబంధిత బీఎల్ఓలకు అందజేసే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు.అలాగే రేపు ఆదివారం కావడంతో ఎక్కువ మంది ప్రజలు ఇళ్లలోనే ఉండే అవకాశం ఉన్నందున, ప్రతి గ్రామం లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేయించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఒక్క అర్హ ఓటరు కూడా మిస్ కాకుండా చర్యలు తీసుకోవాలనికోరారు.

## వేము రత్నాకర్ ను సత్కరించిన కూసంపూడి



**సత్తుపల్లి జూలై04(ప్రజా జ్యోతి)** పి. ఆ ర్. టి. యు మండల మాజీ అధ్యక్షులు వేము రత్నాకర్,తన ఉపాధ్యాయ వృత్తి నుండి పదవీకాలం పూర్తయి,విరమణ పొందినారు. విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్, కూసంపూడి మహేష్‌వారి స్వగృహానికి వెళ్లి,ఆ దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.మహేష్ మాట్లాడుతూ ఉపాధ్యా య వృత్తిలో అందరికి ఆదర్శంగా నిలిచారని, వారి శేష జీవితం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, భగవంతుడు వారికి అష్టైశ్వర్యాలు,ఆరోగ్యాన్ని ఇవ్వాలని శు భాకాంక్షలు తెలియజేశారు.బీఆర్ఎస్ నాయకులు చాంద్ పాషా, గుండ్ర రఘు, అద్దంకి అనిల్ తదితరులున్నారు.

# ఘనంగా వంగవీటి రంగా 79వ జయంతి వేడుకలు



**మధిర ప్రజా జ్యోతి** ప్రజా నాయకుడు మాజీ ఎమ్మెల్యే శ్వంగవీటి మోహన్ రంగా 79వ జయంతి వేడుకలు శనివారం మధిర మున్నూరు కాపు నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు ముందుగా రంగా చిత్రపటానికి నియోజకవర్గ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ళ కృష్ణ మాట్లాడుతూ రంగా బడుగు బలహీన వర్గాల కోసం చేసిన పోరాటం సేవలు చిరస్మరణీయమని కొనియాడారు రంగా ఆశయాలు స్ఫూర్తిగా తీసుకొని సమాజసేవలో ముందుకు సాగుతామని నాయకులు ప్రతిజ్ఞ చేశారు వంగవీటి మోహన్ రంగ 1947 జులై 4 విజయవాడలో జన్మించారు బడుగు బలహీన వర్గాల కోసం అలుపెరగని పోరాటం చేసిన ప్రజా నాయకుడు ఆయన విద్యార్థి దేశనుండే రాజకీయాల్లోకి వచ్చి అనగారిన వర్గాల హక్కుల కోసం కొనియాడా రంగా అంటేనే సామాజిక న్యాయానికి మారుపేరు అయ్యింది కృష్ణాజిల్లా విజయవాడ తూర్పు నియోజకవర్గం నుండి 1983లో ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల కోసం వెంటనే స్పందించి నాయకుడిగాపేరు తెచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గం ఆళ్ళ కృష్ణ, టౌన్ అధ్యక్షుడు నీలం వెంకటేశ్వర్లు,మండల సెక్రెటరీ పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, టౌన్ సెక్రెటరీ కృష్ణ, రంగశెట్టి కోటేశ్వరరావు ,ఆళ్ళ శంకర్రావు, దనిశెట్టి భాస్కరరావు, కొఠారి రాఘవ, వీరంశెట్టి సీతారామయ్య, గూడెల్లి కిరణ్ ,ఎకిటీల కృష్ణారావు కంచర్ల రమణ వీరంశెట్టి, కాళేశ్వరరావు వీరా సంపత్ కుమార్ ,కోలా కొండలరావు, జున్ను సుదర్శన్, తోట సాయి ,బుర్ర శ్రీనివాసరావు, కామిశెట్టి శ్రీను, లంకెమల్ల నాగేశ్వరరావు, గుర్రం సుబ్బారావు, చింతల నాగేశ్వరరావు ,చిన్న వెంకటేశ్వర్లు, గుర్రం సురేష్, 19వ వార్డ్ కౌన్సిలర్ యన్నశెట్టి అప్పారావు, 8వ కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు, సిధా కృష్ణ, చెన్నం స్వామి, ఇల్లూర్ నవీన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి



**చింతకాని జులై 04ప్రజాజ్యోతి :** నాగులవంచ గ్రామానికి చెందిన మొర్రిమేకల నరసయ్య–సావిత్రి దంపతుల కనిష్ట కుమారుడు మొర్రిమేకల శివ–భవాని వధూవరుల కళ్యాణ మహోత్సవానికి మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య,మొర్రిమేకల బసవయ్య–సుక్కమ్మ దంపతులు తదితరులు పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, ఆనందమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ దీవించారు.

# విద్యార్థులకు పుస్తకాలు దుస్తులు పంపిణీ



**మధిర ప్రజా జ్యోతి.** మధిర సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఎంపీపీ ఎస్ మహాదేవపురం పాఠశాల యందు శనివారం విద్యార్థులకు బట్టలు మరియు నోటు పుస్తకాలను సత్యసాయి సేవా సమితి సభ్యులైనటువంటి కోన మోహన్ రావు మరియు సుభాష్ అందజేశారు.ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ సత్యసాయి సేవా సమితి వారి సేవలను పిల్లలకు వివరించి భవిష్యత్తులో మంచిగా చదువుకోవాలని కావలసిన సహకారం భవిష్యత్తులో సత్యసాయి సేవా సమితి తరపున ఉంటుందని తెలియజేశారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లలిత కుమారి పటాన్ బాజీ కరుణ వీణా స్వాతి లక్ష్మీ ప్రియ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.